Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 259
పేజీలు : 3
శుక్రవారం 17.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



విలేకరులు కావలెను

అతి తక్కువ సమయంలోనే అందరి ఆదరణ పొంది, వీక్షకులకు చేరువైన టీమీడియా నెట్‌వర్క్ నుండి మెయిన్ ఎడిషన్, మార్నింగ్ ఎడిషన్, సాయంత్రం ఎడిషన్‌లుగా విజయవంతంగా నడుస్తోంది. జర్నలిస్టుగా రాణించేందుకు పని చేయాలన్న ఆసక్తి గల సీనియర్ జర్నలిస్టులు, యువకులకు ఆహ్వానం పలుకుతున్నాము.


ఖాళీలు: ఖమ్మం నగరం, వైరా, బోనకల్, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్, మెదక్ స్టాఫర్, పాల్వంచ, మణుగూరు, పాలేరు, ఇల్లందు.

tmedia.net.in
Tmedia App & Youtube, Facebook, Instagram, Twitter

8919710365


# ఆగని బాల్య వివాహాలు





## • 5 శాతం అమ్మాయిలకు పెండ్లి

**టీ మీడియా, ఏప్రిల్ 16, హైదరాబాద్ బ్యూరో :** ఇటీవల కాలంలో పెరుగుతున్న ఖర్చులను చూసి ఇంట్లో ఆడపిల్ల ఉంటే చాలు ఆ భారాన్ని తొందరగా దించుకుందామనే చూసే తల్లిదండ్రులే ఎక్కువ మంది ఉన్నారు. పేదరికం, అప్పుల కారణంగా పదహారేళ్ల వయసు దాటితే చాలు వెంటనే పెళ్లి చేసి పంపించేద్దామా అనే అభిప్రాయానికి కొందరు. యుక్త వయసులో ప్రేమ పట్ల ఆకర్షితులవుతారనే భయం, పరువుపోతుందనే బాధతో పది, ఇంటర్ పూర్తవగానే చేసేద్దామా అనే అనుకునే వాళ్లు మరి కొందరు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు వేసవిలో లేదా పెళ్లిళ సీజన్‌లో అధికంగా జరుగుతుంటాయి. తాజాగా 18 సంవత్సరాల లోపు ఉన్న వారు వివాహం చేసుకున్నట్లు సర్వేలో గుర్తించారు. రాష్ట్రంలో బాల్య వివాహాల విషయంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

### 5 శాతం అమ్మాయిలకు వివాహాలు

తెలంగాణ రాష్ట్రంలో చట్టపరమైన నిషేధం ఉన్నా కూడా సామాజికంగా ఇప్పటికీ బాల్య వివాహాలు జరగడం ఇంకా సమస్యగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ఆర్థిక ప్రమాణాలతో మాత్రమే కాకుండా మహిళల స్థితిని కూడా సమగ్రంగా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 5 శాతం అమ్మాయిలకు వివాహాలు అవుతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 16 వేల మంది బాలికలు 18 ఏళ్లలోపు వివాహం చేసుకున్నట్లు తాజా సర్వేలో గుర్తించారు. ఈ పరిస్థితి సాధరణ కంటే నాలుగు రెట్లు అధికంగా ఉంది.ఓసీ అయ్యంగార్/ అయ్యర్‌లలో 21.2 శాతం ఉంది.జైనులో 11 శాతంబీసీ-ఎ గంగిరెద్దులవారు వర్గంలో 8 శాతంకాపులో 2 శాతం వరకు ఉంది.

### గణాంకాలు ఏం చెబుతున్నాయంటే?

ఓసీ ముస్లిం, బీసీ-ఈ షేక్ ముస్లిం వర్గాల్లో కూడా బాల్య వివాహాలు ఎక్కువగా చేస్తున్నారు. ఆర్థికంగా లేదా సామాజికంగా ముందున్న వర్గాల్లో కూడా అమ్మాయిలకు పెళ్లిలు చేస్తున్నారు.తెలంగాణలో సగటు మహిళలు - పురుషుల నిష్పత్తి 0.98 గా ఉంది. అంటే ఆసక్తికరంగా ఎస్టీ గోండ్లు, కోయలు, ఎస్సీ మాలలు, మాదిగల వంటి వర్గాల్లో ఒకటి కంటే ఎక్కువగా నిష్పత్తి నమోదైంది. ఓసీలైన అయ్యంగార్/ అయ్యర్‌లు, రాజులు, ముస్లింలు, జైనులలో ఈ నిష్పత్తి రాష్ట్ర సగటు 0.98 కంటే చాలా తక్కువగా చూపిస్తుంది.

### అంతంత మాత్రంగానే మహిళల విద్య


తెలంగాణ మహిళలు సుమారు 65.5 శాతం మంది పదో తరగతి దాటి ఉన్నత చదువులు చదవలేకపోతున్నారు. అంటే రాష్ట్రంలోని ప్రతి ముగ్గురు మహిళల్లో ఇద్దరు కనీస విద్యను కూడా పూర్తి చేయడం లేదు. ఈ కారణమే మహిళల అభివృద్ధి, సామాజిక పురోగతికి పెద్ద సవాలుగా మారుతోంది. ప్రత్యేకంగా గిరిజన వర్గాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎస్టీ కొలాం మహిళల్లో 83 శాతం మంది వరకు 10వ తరగతి దాటలేదు. బీసీ-ఎ ఒడ్డేలు, బీసీ-డి మాలీలు, ఎస్సీ బేడాలు, ఎస్టీ గోండ్లు వంటి వివిధ వర్గాల్లో కూడా మహిళల విద్యాస్థాయి తక్కువగా ఉంది.మరోవైపు బ్రాహ్మణుల వర్గాల్లో మహిళల విద్యా స్థాయి మెరుగైన స్థాయిలోనే ఉంది. రాజులు, జైనులు, వైశ్యులు, కమ్మ, అయ్యంగార్లు / అయ్యర్లు వంటి వర్గాలు కూడా రాష్ట్ర సగటు కంటే కొంచెం బెటర్‌గా ఉంది. బీసీ-సీ, ఎస్సీ క్రిస్టియన్లు, బీసీ-బీ కంసాలి వర్గాలు కూడా కొంత మెరుగైన స్థాయిలోనే ఉంది. కాని కొన్ని చోట్ల మాత్రమే ఎస్సీ వర్గాల్లో మాల మహిళలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిని ప్రదర్శించడం గమన్హారం. ఇలా ఒకే వర్గంలో కూడా వ్యత్యాసాలు ఉన్నట్లు సూచిస్తోంది.

### కారణాలు ఇవేనా

ప్రస్తుత సమాజ పరిస్థితిల్లో తమ పిల్లలకు ఎలాంటి వేధింపులు, చేదు అనుభవాలు ఎదురుకాకముందే ఓ ఇంటికి ఇల్లాలిని చేయాలనే ఆత్రుత తల్లిదండ్రులు, బంధువుల్లో కనిపిస్తోంది.సామాజికంగా వెళ్లానుకున్న లింగ వివక్ష, బంధుమిత్రల ప్రభావంతో బాల్యంలోనే మూడు ముళ్లు వేయిస్తున్నారు.

# గ్రేటర్‌లో... 41 మంది ఎమ్మెల్యేలు

## • డీలిమిటేషన్‌తో మారనున్న రాజకీయ ముఖచిత్రం




**టీ మీడియా, ఏప్రిల్ 16, హైదరాబాద్ బ్యూరో :** పార్లమెంట్?లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన తెరమీదకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన జరుగుతుందని కేంద్రం స్పష్టం చేయడంతో ఎక్కడ ఏ నియోజకవర్గం ఏర్పడుతుందనే చర్చ ఊపందుకుంది. రాజకీయ వర్గాల మధ్య వాడివేడిగా ఈ అంశంపై చర్చ సాగుతోంది. మరోవైపు హైబ్రిడ్ పద్ధతిలో పునర్విభజన చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేస్తున్న విషయం విధితమే. హైదరాబాద్?లో రోజురోజుకు జనాభా విస్తరించడంతో పునర్విభజనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జనాభా ఎక్కువగా ఉంది. ఇక్కడ ఎక్కువ సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో దాదాపు 7 సెగ్మెంట్లు కొత్తగా వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు యోచిస్తున్నారు. లోక్‌సభ స్థానం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

### ఇదీ పరిస్థితి

2004 తర్వాత రాజధాని ప్రాంతం చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లాకు వలసొచ్చిన వారి సంఖ్య లక్షల్లోకి చేరింది. నగర శివారు ప్రాంతాలు కూడా భారీ ఎత్తున అభివృద్ధి చెందాయి. 2004కు పూర్వం గ్రామాలుగా ఉన్న ప్రాంతాలు ప్రస్తుతం మెట్రో నగరంలో కలిసిపోయి సింగపూర్, మలేషియా తరహాలో ఆకాశహర్మ్యాలు ఆవిర్భవించాయి. మరోవైపు జనసాంద్రత కూడా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లోనే నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని రాజకీయ నేతలు అంచనా వేస్తున్నారు.హైదరాబాద్ జిల్లాలో 2 లోక్‌సభల పరిధిలో మొత్తం 14 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక నియోజకవర్గం మల్కాజిగిరి పరిధిలో ఉంది. మొత్తం 15 ఉంటే మరో 7 నియోజకవర్గాలు పెరగనున్నాయని అంచనా.ఓల్డ్?సిటీ పరిధిలో బహదూర్‌పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట, గోషామహల్, యాకుత్‌పుర, కార్వాన్, మలక్‌పేట ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ కొత్తగా 2 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అబిడ్స్ లేదా కోఠి, చాదర్‌ఘాట్ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.నాంపల్లి, సనత్‌నగర్, సికింద్రాబాద్, అంబర్‌పేట్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, ముషీరాబాద్ నియోజకవర్గాలు ఉన్నాయి. కొత్తగా బంజారాహిల్స్, హిమాయత్‌నగర్, అమీర్‌పేట, బేగంపేట పేర్లు తెరపైకి వస్తున్నాయి. వీటిలో ఏవీ కార్యరూపం దాల్చుతాయనేది సందేహం. బంజారాహిల్స్ కచ్చితంగా ఉంటుందని రాజకీయ నేతలు భావిస్తున్నారు. గతంలోనే ఖైరతాబాద్ నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడింది.రంగారెడ్డి జిల్లా పరిధిలో మహేశ్వరం, చేవెళ్ల, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, షాద్‌నగర్, ఎల్‌బీనగర్, కల్వకుర్తి(పాక్షికం), నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ జనాభా ప్రాతిపదికన గచ్చిబౌలి, నార్సింగి, శంషాబాద్, మణికొండ, మియాపూర్, చందానగర్ నియోజకవర్గాలు ఏర్పడనున్నాయని అంచనా వేస్తున్నారు. శేరిలింగంపల్లి పరిధిలో అధిక జనాభా ఉండటంతో వీటిని విభజించే అవకాశం కనిపిస్తోంది.మేడ్చల్ జిల్లాలో మేడ్చల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ కొత్తగా కాప్రా, బోడుప్పల్, బాలానగర్, బాచుపల్లి ఏర్పడే ప్రతిపాదనలు ఉన్నాయి.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా మరో రెండు లోక్‌సభ స్థానాలు ఏర్పాటు కానున్నాయని రాజకీయ నేతలు భావిస్తున్నారు.

# పేదరికానికి కులం కూడా ఓ కారణమే!



## • సమగ్ర కుటుంబ సర్వేలో షాకింగ్ నిజాలు

**టీ మీడియా, ఏప్రిల్ 16, హైదరాబాద్ బ్యూరో:** ఆర్థిక పరిస్థితులు వెనకబాటుకు ప్రధాన కారణమైనా, కులం అనేది పేదరికానికి సంబంధించి అన్ని స్థాయిల్లోనూ బలమైన ప్రభావం చూపిస్తోందని స్వతంత్ర నిపుణుల కమిటీ వెల్లడించింది. పేదరికమనేది కులంతో బలంగా ముడిపడిన అంశమని తెలిపింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వే నివేదికను అధ్యయనం చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది.

### నివేదికలో ఏముందంటే?

దేశంలో కులం లేదు, కేవలం పేదరికం మాత్రమే ఉంది. పేదరికానికి కులాన్ని కలిపి అణచివేతకు గురవుతున్నారని కొందరు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇప్పటికీ వెనకబాటుకు, పేదరికానికి కులం ప్రధాన కారణమని బలంగా చెప్పేవారూ ఉన్నారు. నిపుణుల కమిటీ ఈ విషయమై సమగ్ర సర్వే నివేదిక ద్వారా అధ్యయనం చేసింది.

### ఆ అధ్యయనంలో తెలుసుకున్న విషయాలివే

పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది పేదలు నివసిస్తున్నారని, పట్టణాలతో పోల్చితే గ్రామాల్లో భూమి యాజమాన్యం ఎక్కువగా ఉన్నప్పటికీ పేదలు అక్కడే ఎక్కువగా ఉన్నారని తేలింది.జనరల్? కులాల కన్నా బీసీలు, బీసీల కన్నా ఎస్టీలు, ఎస్టీల కన్నా ఎస్సీల పేద కుటుంబాలు జీవనోపాధి సూచికల్లో వెనకబడి ఉన్నాయి.

### సర్వేలో వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తే :

సర్వేలో కుటుంబాల వార్షికాదాయాన్ని గణకులు అడిగినప్పుడు 12 రకాల ఆదాయ పరిమితుల్లో ఆయా కుటుంబాలు ఏడాదికి రూ.50 వేల నుంచి రూ.కోటికి పైగా ఉందని వెల్లడించాయి.పేదరికాన్ని పరిశీలించేందుకు సర్వేలో రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలను పరిగణనలోకి తీసుకుంటే దాదాపు 1.1 కోటి కుటుంబాలున్నాయి. వాటిలో 63.4 లక్షలు బీసీ, 21.5 లక్షల ఎస్సీ, 14.3 లక్షల ఎస్టీ, 9.2 లక్షల జనరల్ కులాలున్నాయి.రాష్ట్రంలోని మొత్తం 242 కులాల్లో బీసీల్లో యాదవులు, ముదిరాజ్?లు, ఎస్సీలో మాదిగలు, ఎస్టీల్లో లంబాడీలే ఎక్కువ పేదలుగా ఉన్నారు. వీరిందరికీ సంవత్సరానికి రూ.లక్షలోపు వార్షిక ఆదాయం వస్తుంది. ఇందులో 1.1 కోట్ల కుటుంబాల్లో 40 శాతం వరకు వీరు, మిగత నాలుగు కులాల జనాభా 33 శాతం మాత్రమే ఉంది.జనరల్? కులాల్లోని పేదలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదలకు మధ్య వెనకబాటులో వ్యత్యాసాలు, అసమానతలు పోల్చేందుకు 14 రకాల సామాజిక, విద్య, ఉద్యోగాలు, జీవన ప్రమాణాల సూచికలను పరిశీలించగా, మిగతా వర్గాల్లో కులం ఎంత ముఖ్యమైందో పేదల్లోనూ కుల ప్రభావం అంతే బలంగా ఉంది.

### పేదరికం ఇలా..

కేటగిరీ పేదరిక (శాతం)
బీసీ 58.4,ఎస్సీ 19.7,ఎస్టీ 13.2,జనరల్ 8.5అట్టడుగున ఎస్సీ, ఎస్టీ, బీసీలు

వెనకబాటు సూచీ అందరి పేదల్లో ఒకేలా లేదు. రూ.లక్ష కన్నా ఆదాయం తక్కువ ఉన్న కుటుంబాల్లో 13 రకాల వెనకబాటు అంశాలు పరిశీలించినప్పుడు విద్య నుంచి మరుగుదొడ్లు, రిఫ్రిజిరేటర్లు, విద్యుత్తు సౌకర్యం కలిగిన గృహాలు, రోజువారీ వేతన కార్మికులు, బాల కార్మికులు, కులాంతర వివాహాలు, ఆర్థిక రుణ భారాల వరకు ప్రతి దానిలోని జనరల్? కులాల కన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధ్వానస్థితిలో ఉన్నారు.పేద కుటుంబాల్లోని జనరల్? కులాలకు చెందిన 40 శాతం మంది పిల్లలు ప్రైవేటు స్కూల్స్?లో చదువుతున్నారు. ఇంగ్లీష్? మీడియంలో చదువుతున్న పేద కుటుంబాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు కూడా ఇదే పరిస్థితులు ఉన్నాయి.సంవత్సరానికి రూ.లక్ష ఆదాయం కలిగిన 56 కులాల్లో పేదల వెనుకబాటు సూచీని పరిశీలిస్తే, వెలమల్లో తక్కువ వెనకబాటు ఉంటే ఎస్సీ బేడల్లో అత్యధిక వెనకబాటు కనబడుతుంది.రాష్ట్రంలో సగానికి పైగా భూములు ఆ కులాల వారి వద్దే - వెల్లడించిన సమగ్ర కుటుంబ సర్వే.

# తెలంగాణలో లోక్‌సభ సీట్లు 26కు

## • ఏపీలో 38కు పెరుగుతాయ్: అమిత్ షా
## • కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారన్న మోదీ



**టి మిడియా ఏప్రిల్ 16 ,ఢిల్లీ బ్యూరో:** మహిళల బిల్లు తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారని, ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువస్తున్నారని ప్రధాని అన్నారు. అయితే, విభజన రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారని మోదీ గుర్తు చేశారు. అలాగే, డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని, చిన్న, పెద్ద రాష్ట్రం అనే భేదాలు తమకు లేవని ప్రధాని వ్యాఖ్యానించారు. అయితే, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వ్యతిరేకులు నేరుగా ముందుకు రావాలని ప్రధాని పేర్కొన్నారు. దేశానికి హాని చేసే, నష్టం కలిగించే అంశాలను సభ్యులంతా ఖండించాలన్నారు. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారని, పంచాయతీ నుంచి కేంద్రమంత్రి వరకు నారీమణులు వారి శక్తి, సామర్థ్యాలు నిరూపించుకున్నారని ప్రధాని కొనియాడారు. కాబట్టి, దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందేనని ఆయన చెప్పుకొచ్చారు.డీలిమిటేషన్‌పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో ప్రస్తుతం 17 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, అవి 26కు పెరుగుతాయని చెప్పారు. అంటే 3.13 శాతం నుంచి 3.18 శాతానికి సీట్లు పెరుగుతాని వివరించారు. ఏపీలో లోక్‌సభ సీట్లు 25 నుంచి 38 సీట్లు, కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కు, కేరళలో 20 నుంచి 36కు పెరుగుతాయని వివరించారు.


డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ముందుకు సాగుతున్న
కేంద్ర ప్రభుత్వ ఐటి ఎథిక్స్ కోడ్‌కు అనుగుణంగా నడుస్తున్న
టీ మీడియా
(తెలుగు డిజిటల్)
ఈ పేపర్‌కు జిల్లా వారీగా ఫ్రాంచైజీలు ఇవ్వబడుతున్నాయి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
కాల్ చేయండి: 8919710365
✔ నిజాయితీగా...
✔ నమ్మకంతో...
✔ సమాజం కోసం...
✔ ప్రజల పక్షంగా...
Following IT Ethics Code of Government of India | www.tmedia.net.in | /tmediadigital

# తెలంగాణలో కులాంతర వివాహాలకు గ్రీన్ సిగ్నల్

## -కాపులు, బ్రాహ్మణ వర్గాల్లో పెరుగుతున్న కులాంతర వివాహాలు



**టీ మీడియా, ఏప్రిల్ 16, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు ఇంకా పరిమితంగానే ఉన్నప్పటికీ కొన్ని వర్గాల్లో మాత్రం మార్పు గణనీయంగా కనిపిస్తోంది. అయ్యంగార్లు, అయ్యర్లు వర్గంలోని 12 శాతం కుటుంబాల్లో కులాంతర వివాహాలు జరిగినట్లు సమగ్ర కుటుంబ సర్వే వివరాలు చెబుతున్నాయి. ఎస్సీ క్రిస్టియన్లు(9.9శాతం), రాజులు(8.7శాతం) కూడా ఈ దిశలో ముందంజలో ఉన్నారు. బీసీ-ఎ గంగిరెద్దులవారు, అగ్నికుల క్షత్రియులు, ఓసీ కాపులు, బ్రాహ్మణుల వంటి వర్గాల్లో కూడా ఈ ధోరణి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో నివసించే వర్గాల్లో కుల పరిమితులు చాలా మేరకు తగ్గుతున్నాయి. మరోవైపు ఎస్టీ కొలాం(2.6 శాతం), బీసీ-డి మాలి(2.6శాతం), ఎస్టీ గోండ్లు(2.8శాతం) వంటి వర్గాల్లో కులాంతర వివాహాలు చాలా తక్కువగా నమోదు అయ్యాయి. వీటి వెనుక భౌగోళిక వేర్పాటు, సంప్రదాయాల ప్రభావం ముఖ్య కారణాలుగా చెబుతున్నారు. ఆర్థికంగా బలమైన వర్గాలైన ఓసీ వెలమలు(5.1శాతం), రెడ్లలో(4.4శాతం) కూడా కులాంతర వివాహాలు తక్కువగా జరిగాయి.

### ఆకస్మికంగా వచ్చే ఖర్చులతో అప్పులు

ఇది ఆర్థిక అభివృద్ధి ఉన్నా కుల ఆచారాలు ఇంకా బలంగానే ఉన్నాయనే అంశాలను సూచిస్తోంది. వివాహాలు లేదా వైద్య అవసరాల కోసం తీసుకునే అప్పులు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల కుటుంబాలను మాత్రమే ప్రభావితం చేస్తున్నాయి. ఆకస్మికంగా సంభవించే ఖర్చులు ఈ వర్గాలను అప్పుల బారిన పడేలా చేస్తున్నాయి. అలాగే అనధికార రుణదాతలపై ఆధారపడే పరిస్థితి కూడా ఈ వర్గాల్లో ఇప్పటికీ ఎక్కువగా ఉంది. బ్యాంకుల వంటి అధికారిక ఆర్థిక సంస్థల సేవలు వీరికి అందుబాటులో లేకపోవడాన్ని ఇది సూచిస్తోందని సమగ్ర సర్వేలో తేలింది.

### విద్యాస్థాయుల్లో అసమానతలు

రాష్ట్ర జనాభాలో 90 శాతంగా ఉంటూ ఒక్కొక్కటి 50,000 కంటే ఎక్కువ జనాభా కలిగిన 56 ప్రధాన కులాల విద్యా స్థాయుల్లో అసమానతలున్నాయని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ఓసీ(అప్పర్ క్యాస్ట్)ల్లో అందరి కంటే ఎక్కువగా జైనుల్లోనే విద్యాపరంగా అత్యంత వెనుకబాటుతనం ఉందని వెల్లడించింది. బీసీల్లోని బీసీ-ఏలో వడ్డెరలు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన వర్గంగా చివరి స్థానంలో ఉండటం గమనార్హం. ఓసీలైన రెడ్లు విద్యాసాధనలో బీసీ-సీలోని దళిత క్రైస్తవులు, బీసీ-బీలోని కంసాలి వంటి కొన్ని వెనుకబడిన తరగతుల వర్గాలతో సమానంగా ఉండటం విశేషం. ఓసీ ముస్లింలు విద్యాపరంగా కొంత వెనుకంజలో ఉన్నారు. వీరు అనేక బీసీ గ్రూపుల కంటే దిగువ స్థాయిలో ఉన్నారు. బీసీ-ఏలోని వాల్మీకులు, పిచ్చిగుంట్ల, బీసీ-ఇలోని ఖురేషి ముస్లింలు, బీసీ-బీలోని ఆరె మరాఠి, బీసీ-డీలోని మాలిలు, బీసీ-ఏలోని అగ్నికులక్షత్రియ, ముదిరాజ్ కులాలు మెజారిటీ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కంటే విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు.

### ఆర్యవైశ్యులు, వెలమలు, బ్రాహ్మణుల్లో 37 శాతం

తెలంగాణలో డిప్లొమా, అంతకంటే ఎక్కువ ఉన్నతవిద్య చదివిన వారి సగటు 36.3 శాతంగా ఉంది. ఉన్నత విద్యాసాధనలో అగ్రస్థానంలో ఉన్న కులానికి, అట్టడుగున ఉన్న కులానికి మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా స్పష్టంగా ఉంది. ఎస్టీ కొలాం వర్గంలో కేవలం 4.4 శాతం మంది మాత్రమే డిప్లొమా లేదా అంతకంటే ఎక్కువ చదువును కలిగి ఉన్నారు. ఓసీలైన ఆర్యవైశ్యులు(కోమటి), వెలమలు, బ్రాహ్మణుల్లో అత్యధికంగా 37 శాతం మంది ఈ స్థాయి విద్య అభ్యసించారు. ఇది రాష్ట్ర సగటు కంటే దాదాపు రెట్టింపుగా ఉంది. విద్య విషయంలో ఎస్సీ గోండ్లు, బీసీ-డీ మాలిలు, బీసీ-ఇ ఖురేషి ముస్లింలు, బీసీ-ఏ వడ్డెర, వాల్మీకులు, బీసీ-ఇ షేక్ ముస్లింలు, ఎస్సీ మాదాసీలు, ఓసీ ముస్లింలు, అత్యంత వెనుకబడి ఉన్నారు. మరోవైపు చాలా వరకు ఓసీ కులాలతో పాటు సరిసమానంగా బీసీలు, క్రిస్టియన్లు, బీసీ-బీ పద్మశాలీలు, కంసాలి, పెరిక వంటి బీసీ కులాలు ఉన్నత విద్యలో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాయి.


### ఇంగ్లీష్ మీడియంలో

తెలంగాణలోని 56 ప్రధాన కులాలను పరిశీలిస్తే, ప్రతి కులం నుంచి 30 ఏళ్లలోపు ఉన్నవారిలో సగటున 47 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నారు. ఓసీల్లో బ్రాహ్మణులు, ఆర్యవైశ్యుల్లో ఇది 72 శాతం ఉండగా, ఎస్టీలైన కొలాం సామాజిక వర్గంలో కేవలం 11 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ మాలల శాతం రాష్ట్ర సగటుతో సమానంగా ఉండగా, మెజారిటీ ఎస్సీ, ఎస్టీ కులాలు 47 శాతం సగటు కంటే తక్కువగానే ఉన్నాయి. ప్రతి కులం నుంచి సగటున 9.8 శాతం మంది పిల్లలు ప్రైవేటు లేదా ప్రభుత్వేతర స్కూళ్లకే వెళు తున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గంలో 38 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తుండగా, ఎస్సీ కొలాంలలో కేవలం 1 శాతం మందికే ఈ అవకాశం అందుబాటులో ఉంది.

### కార్లలో 16.40 శాతంతో బ్రాహ్మణులే

అత్యధికంగా 16.40 శాతం బ్రాహ్మణుల ఇళ్లలో సొంత కార్లు ఉన్నాయి. ఓసీల వద్ద ఓబీసీల కంటే మూడు రెట్లు, ఎస్సీలు, ఎస్టీల కంటే ఐదు రెట్లు అధికంగా కార్లు కలిగి ఉన్నారు. రాష్ట్రంలో సగటున 3.20 శాతం కుటుంబాలకు సొంత కార్లున్నాయి. అత్యధిక శాతం బ్రాహ్మణ కుటుంబాలకు ఉండగా ఆ తర్వాత రాజులు, కమ్మలు, కాపులు, వైశ్యులు, వెలమలు, జైన్ల కుటుంబాల వారే ఎక్కవగా ఉన్నారు. బీసీ-సి క్రిస్టియన్లు, బీసీ-బిలోని కంసాలి కుటుంబాల్లో కూడా సగటు, అంతకంటే ఎక్కువగా కార్లు ఉన్నాయని తెలిసింది. అతి తక్కువగా ఎస్టీ కొలాంలో 0.2 శాతం కుటుంబాల్లో మాత్రమే కార్లు ఉన్నాయి.

---



## మంత్రి దామోదర్ రాజనరసింహకు వివాహ ఆహ్వానం

**టీ మీడియా, ఏప్రిల్ 16, టేక్మాల్:**బొడ్మాట్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్పా పాటిల్ సోదరుడు, లింగయత్ సంఘం అధ్యక్షులు మరియు కాంగ్రెస్ యువ నాయకులు వినోద్ పాటిల్ వివాహ మహోత్సవానికి రావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు ఆహ్వాన పత్రికను అందజేశారు.గురువారం మంత్రిని కలిసి శుభలేఖను అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ అవినాష్, ఉపసర్పంచ్ నాగభూషణం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని వారు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నర్సింలు, గోపాల్, శ్రీశైలం, భూషణ్, సీనియర్ నాయకులు అందోల్ విట్టల్, రవి శంకర్, యువ నాయకులు ధనుంజయ, రాకేష్ రెడ్డి, శ్రవణ్, శ్రీనివాస్ మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షర శిఖరాగ్రాన వనపర్తి ఆణిముత్యం

- హసిత శ్రీకి ఎన్ఎస్యుఐ ఘన సన్మానం





**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణానికి చెందిన రావుస్ కళాశాల విద్యార్థిని ఎం. హసిత శ్రీ ఇంటర్మీడియట్ యంపిసి ఫలితాల్లో 996 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కీర్తిని దశదిశలా చాటింది. అసాధారణ ప్రతిభతో అగ్రపీఠాన్ని అధిరోహించిన హసిత శ్రీ విజయం నేటి యువతకు ఒక గొప్ప పాఠం.హసిత శ్రీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయం గురించి తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఎస్యుఐ నాయకులు బి. శ్రీకాంత్ విద్యార్థిని స్వగృహానికి వెళ్లి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కృషినీ, పట్టుదలనూ కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి, తల్లిదండ్రులకు మరియు వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఎం. హసిత శ్రీకి హృదయపూర్వక అభినందనలు. నీ ప్రయాణం నిరంతరం దిగ్విజయంగా సాగాలని కోరారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- పాల్గొన్నడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గోపాల్ పేట్ మండలకార్యాలయంలో , పెబ్బేర్ సహారా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగారాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయింది అని ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది అని అన్నారు.మేం పాలకులం కాదు సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి శ్రమిస్తున్నాం అని అన్నారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు వార్డులలో నిధులు కేటాయించి పట్టణాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.పట్టణ , గ్రామల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత,రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం అని అన్నారు.ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు ప్రగతి ప్రణాళిక తేవాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే "ప్రజాపాలన పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం అని మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతుందని అన్నారు.గోపాల్ పేట్ మండలం పోల్కేపహాడ్ గ్రామ సర్పంచ్ బంగారయ్య గ్రామంలో మద్యపాన నిషేధించినందుకు చిన్నా రెడ్డి , ఆదర్శ్ సురభి బంగారయ్యను శాలువాలతో సన్మానించారు.గ్రామాలలో రైతులు పొలాల్లో ఒకే పంట పండించకుండా పంట మార్పిడి చేసి లాభాలను పొందాలని రైతులకు సూచించారు.గ్రామాల్లోని ప్రజలు మద్యం బందు చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి అని సూచించారు.ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి అని తెలిపారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం,500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి అని అన్నారు.తెలంగాణ రైజింగ్ - 2047" విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా పాకిస్థాన్‌లా... ఆంధ్రప్రదేశ్ విభజన

- మంత్రులు సహా బీఆర్ఎస్ నేతల ఫైర్



**టీ మీడియా, ఏప్రిల్ 16, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏపీ, తెలంగాణాలను దేశాన్ని భారత్, పాకిస్తాన్‌గా విభజించిన బ్రిటీషర్ల కంటే ఘోరంగా ఉందని కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారి తీశాయి. నియోజకవర్గాల పునర్విభజనకు రాష్ట్ర జనాభాను, జీఎస్‌డీపీని అనుసంధానించాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన అత్యంత తెలివితక్కువదని అది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం : తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ నిరంతరం విషపూరిత వ్యాఖ్యలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విభజనను బ్రిటిష్ ఇండియా విభజనలో పోల్చడం అసత్యమని ఆక్షేపించారు. పార్లమెంట్‌లో తెలంగాణను కించపరిచేలా మాట్లాడడం ఖండనీయమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ గౌరవాన్ని కించపరిస్తే సహించమని హెచ్చరించారు. తెలంగాణను అగౌరవపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు కేంద్రమంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

### క్షమాపణ చెప్పాలన్న హరీశ్‌రావు

పార్లమెంట్ సాక్షిగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినందుకు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చిన సూర్య వ్యాఖ్యలను బీఆర్?ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దశాబ్దాల పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజల త్యాగాల ఫలితమని హరీశ్ అన్నారు. అలాంటి మహోన్నత ఉద్యమాన్ని విద్వేషపూరిత విభజనతో పోల్చడం చరిత్రను అవమానించడమేనని మండిపడ్డారు. బీజేపీ అధిష్టానం వెంటనే ఈ వ్యాఖ్యలను ఖండించి, తన పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ నీళ్లు

- అధికార పార్టీ అండతో అనుమతులు నిల్
- చోద్యం చూసిన మున్సిపల్ అధికారులు







**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ నీళ్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. అధికార పార్టీ అండతో ఎలాంటి అనుమతులు లేకుండా కనెక్షన్లు తీసుకుంటున్నారు. పరిశీలించవలసిన మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. తెలంగాణలో ఇళ్ల నిర్మాణానికి మిషన్ భగీరథ నీటిని ఉపయోగించరాదు. మిషన్ భగీరథ నీరు ప్రధానంగా ఇంటింటికి తాగునీటి సరఫరా కోసం ఉద్దేశించినది. నిర్మాణ పనులకు (కట్టడాలకు, క్యూరింగ్‌కు) వీటిని వాడటంపై అధికారికంగా స్పష్టమైన నిబంధనలు లేవు. కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న సమయంలో, నిర్మాణాలకు తాగునీటిని వాడకూడదని స్థానిక సంస్థలు/గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ నియమాలు విధించవచ్చు. నీటిని వాడే ముందు మీ స్థానిక గ్రామ పంచాయతీ లేదా మిషన్ భగీరథ కార్యాలయంలో అనుమతి తీసుకోవాలి. నిర్మాణాలకు, క్యూరింగ్‌కు సాధారణంగా బోరు నీరు లేదా ట్యాంకర్ నీటిని వాడటం మంచిది. మిషన్ భగీరథ నీరు రక్షిత నీరు కాబట్టి, దీన్ని ఎక్కువగా నిర్మాణాలకు వాడితే వేసవిలో తాగునీటి కొరత ఏర్పడవచ్చు. కావున మున్సిపల్ అధికారులు పరిశీలించి నిర్మాణానికి వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. గురువారం అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ 30వ వార్డులో తన సెకండ్ ఫ్లోర్ భవనానికి ఇంటి నిర్మాణం ఇంకా పూర్తి కాకముందే తన ఇంటికి మిషన్ భగీరథ నీటిని తీసుకోవడం జరిగింది. అనంతరం ఇంకా పని కూడా ప్రారంభం కానీ ప్లాట్ కు మిషన్ భగీరథ పైప్ లైన్ మళ్లించడం జరిగింది. ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ నీటిని వాడుతున్న యజమానులపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ పీర్లగుట్ట ఏడో వార్డులో వికలాంగుడు అయిన జాఫర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గురువారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని వారి బంధువులు 22వ వార్డు కౌన్సిలర్ ఎర్వ అరుణ మెకానిక్ శ్రీనుకి తెలుపగా మెకానిక్ శ్రీను జాఫర్ నివాసానికి వెళ్లి జాఫర్ భౌతిక గాయానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని చెప్పి 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## రహదారులపై భద్రత ప్రతిజ్ఞ చేసిన వాహనదారులు




**టీ మీడియా ఏప్రిల్ 16 ఆత్మకూర్ :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఎంపీడీవో ప్రాంగణంలో సిఐ శివకుమార్ ఎస్సై జయన్న వాహనాలు నడిపేవారు ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తానని, రోడ్డుపై వాహనం బాధ్యత యుతంగా నడుపుతానని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరిస్తానని, హెల్మెట్ ధరించాలని ఇతరులకు సూచనలు చేస్తానని, వాహనం నడిపేటప్పుడు గానీ కూర్చున్నప్పుడు గానీ సీక్రెట్ వాడాలని, మద్యం మాదక ద్రవ్యాలు తీసుకొని వాహనం నడపనని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వాడాలని, అత్యవసర వాహనాలకు దారి ఇస్తా నని, ట్రాఫిక్ సిగ్నల్స్ న్యూస్ పాటించాలని సిఐ ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు.

## త్రాగునీటి సమస్య పరిస్కారానికి కృషి



**టీ మీడియా, ఏప్రిల్ 16, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో రైల్వే ట్రాక్ ఉన్నందువల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామంలోని కిందిగేరి ప్రజలు త్రాగునీటి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సతీష్, డిసిసి జిల్లా సెక్రెటరీ తులసిరాజు యాదవ్ ఆధ్వర్యంలో దేవరపల్లి గ్రామ కిందిగేరీ ప్రజల సమస్యను సౌత్ సెంట్రల్ రైల్వే డిఇఎన్ అధికారి కి గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యలను వివరించగా వారు గత 30 సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యకు తగిన ఏర్పాట్లు చేయాలని కృషి చేస్తూ స్థానిక రైల్వే శాఖ అధికారి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేసిన స్థానిక మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మామిడి చెట్ల సింధుజ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన సమస్యలు తెలిపిన సర్పంచ్

**టీ మీడియా ,ఏప్రిల్ 16, దేవరకద్ర:**మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో , ఎంపీడీవో , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డు నెంబర్లు మహిళా సంఘం సభ్యుల సమక్షంలోవెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ సభాముఖంగా మాట్లాడుతూ, ప్రస్తుత మన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో మా గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలియజేశారు. అలాగే గత పాలనలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టా పత్రాలు ఇంకా అందకపోవడం, కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉండడం వంటి సమస్యలను గౌరవ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించి, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని సర్పంచ్ రామాంజనేయులు కోరారు.



## స్థల మార్పు పై ప్రజా అభిప్రాయ సేకరణ

**టీ మీడియా ,ఏప్రిల్ 16, చిన్నచింతకుంట:**మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ చిన్న చింత కుంట మండలంలో పర్దిపూర్ మరియు నెల్లికోండి గ్రామంలో ప్రజలతో అభిప్రాయం సేకరణ కార్యక్రమం నిర్వహించరూ.ఇప్పటికె ఇతనల్ కెమికల్ ఫ్యాక్టరీ నుండీ వచ్చే చెడు రసాయనలను పిలుస్తున్నాం అని ఇంకా పాఠశాల నిర్మాణం చేస్తే పిల్లల భవిషత్తు అంధకారంలో వెళ్తుంది.విద్యావేత్త సామజిక అవగాహనా ఉన్న శాసన సభ్యులు ఇట్టి స్థలం విషయంలో పునః పరిశీలన చేయాలనీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు , బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు రాము, సంతోష్ రెడ్డి పరిధిపూర్ లో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. స్వామి.చర్ల పల్లి గోవిందు.కెసిఆర్ నర్సింహా. తెలుగు నర్సింహా. పెద్ద బాల్ రాజు గౌడ్. చాకలి శంకర్.వార్డు సభ్యులు దాసరి వేణు. పూజరి బుచప్ప.గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రన్న. ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్కి మైబు. గ్రామ యూత్ అధ్యక్షులు బైని బాలరాజ్. బిక్షపతి.గట్టప్ప. దండోలి నరేష్. బెన్నే నర్సింహా.పూజరి మల్లేష్. దాసప్ప. బొంబై మల్లేష్.ప్యాట శ్రీను. పూసల్పడు వెంకటేష్. రాసాలి చిన్న బురాన్. పెద్ద బురణప్ప. కోలాషెడ్డు రాజు. చంద్రయ్య. దామోదర్, నెల్లి కొండి లో మాజీ ఎంపీటీసీ సాయిలు. గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నయ్య గౌడ్. శాంసన్. రవి. ప్రకాష్. వెంకటేష్. రమేష్. నర్సింహా. చెన్నప్ప. రాములు గౌడ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంక్ "లోన్" తీర్చేశారా..?

• **తీసుకోవాల్సిన డాక్యుమెంట్స్ ఇవే**

**టీ మీడియా, ఏప్రిల్ 15, హైదరాబాద్ బ్యూరో :** మనలో చాలా మంది అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమైనప్పుడు బ్యాంకుల నుంచి లోన్స్ తీసుకుంటుంటారు. ఉద్యోగం, ఇళ్లు, బిజినెస్, వెహికల్, పిల్లల స్టడీస్ ఇలా ఏ అవసరానికైనా అత్యవసరంగా మనీ కావాల్సినప్పుడు రుణాలు తీసుకుని వాయిదాల్లో చెల్లిస్తుంటారు. అయితే, మీరు పర్సనల్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్.. ఇలా ఏదైనా సరే చివరి ఈఎంఐ కట్టగానే బాధ్యత తీరిపోదు. లోన్ పూర్తిగా క్లోజ్ అయ్యాక టి? అవి ఎందుకు తీసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.మనలో చాలా మంది సరైన అవగాన లేక బ్యాంక్?లో లోన్ క్లోజ్ చేశాక దానికి సంబంధించి కొన్ని సర్టిఫికెట్స్ తీసుకోవడం మరచిపోతుంటారు. అలా మర్చిపోవడం కారణంగా ఫ్యూచర్?లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. నార్మల్?గా లోన్ పూర్తయ్యాక చాలా బ్యాంకులు అడగందే ఈ పత్రాలను వాటంతట అవే ఇవ్వవు. దాంతో మీరు మరచిపోయి వాటిని తీసుకోకుండానే వెళ్లిపోతుంటారు. అలా మీరు లోన్ కంప్లీట్ అయ్యాక ఈ ఐదు ముఖ్యమైన పత్రాలను తీసుకోకపోవడం వల్ల లోన్ పూర్తిగా కట్టినప్పటికీ స్టేటస్ యాక్టివ్?లో ఉండి మీ క్రెడిట్? స్కోర్?పై ప్రభావం చూపిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్త లోన్లు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు. అందుకే, ఎవరైనా సరే ఏ లోన్ తీసుకున్నా క్లోజ్ చేసేటప్పుడు బ్యాంకు నుంచి



కచ్చితంగా ఈ ఐదు ముఖ్యమైన డాక్యుమెంట్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ఆ ముఖ్యమైన పత్రాలు ఏమిటంటే?**

### 1. లోన్ క్లోజర్ సర్టిఫికెట్ :

ఇది మీ అప్పు అధికారికంగా ముగిసిందని చెప్పే డాక్యుమెంట్. మీరు తీసుకున్న లోన్ పూర్తి అయినట్లు కన్ఫార్మ్ చేస్తూ బ్యాంక్ మీకు ఈ సర్టిఫికేట్ ఇస్తుంది. ఇందులో మీరు పూర్తిగా డబ్బులు చెల్లించి లోన్ కోజ్ చేసినట్లు తెలిపే వివరాలు ఉంటాయి.

### 2. నో డ్యూస్ సర్టిఫికేట్

మీరు బ్యాంకుకు ఎలాంటి బాకీ లేరని నిరూపించే డాక్యుమెంట్ ఇది. భవిష్యత్తులో లీగల్?గా ఎలాంటి సమస్య వచ్చినా ఈ సర్టిఫికెట్ ఉపయోగపడుతుంది. అందుకే, లోన్ క్లోజ్ చేస్తున్నప్పుడు బ్యాంకు నుంచి నో డ్యూస్ సర్టిఫికేట్(చీణజ)/ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(చీఉజ) తప్పనిసరిగా తీసుకోవాలి.

### 3. ఒరిజినల్ పత్రాలు :

లోన్ తీసుకునే సమయంలో మీరు బ్యాంకులో సబ్మిట్ చేసిన ఒరిజినల్ ఆస్తి పత్రాలు, సేల్ డీడ్ లేదా వెహికల్ పేపర్స్ అన్నీ తిరిగి వచ్చాయో లేదో చెక్ చేసుకోవాలి.

### 4. ఫైనల్ రీపేమెంట్ స్టేట్‌మెంట్ :

మీరు ఏ లోన్ తీసుకున్నప్పటికీ అది క్లోజ్ చేసేటప్పుడు చివరిగా కట్టే పేమెంట్ స్టేట్?మెంట్ కచ్చితంగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే లోన్ క్లోజ్ అయితే ఈ స్టేట్?మెంట్ తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే, మీరు కట్టిన పేమెంట్ స్టేట్?మెంట్ పూర్తిగా లోన్ చెల్లించినట్లు ఉండేలా తీసుకోవాలి. దీన్నే ఫైనల్ రీపేమెంట్? స్టేట్?మెంట్?గా చెబుతారు. ఫ్యూచర్?లో మీరు తీసుకున్న లోన్?కు సంబంధించి ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ఈ పత్రం చాలా యూజ్ అవుతుంది.

### 5. లీన్ రిమూవల్ లేదా హైపొతికేషన్ :

లోన్ ఉన్నంతకాలం మీ ఆస్తి/వెహికల్?పై బ్యాంకుకు హక్కు ఉంటుంది. అందుకే, మీరు హోమ్ లోన్ తీసుకున్నట్లయితే అది కంప్లీట్ అయ్యాక రిజిస్ట్రార్ ఆఫీస్?కు లేదా వెహికల్ లోన్ అయితే ఆర్?టీఓ ఆఫీస్?కు వెళ్లి ఈ లీన్?ను తొలగించుకోవాలి. అప్పుడే ఆ ఆస్తి లేదా వాహనంపై మీకు పూర్తి హక్కు వస్తుందంటున్నారు నిపుణులు.

## మండల అభివృద్ధి కి రూ. 83 కోట్ల

# సంక్షేమ జాతర



**టి మీడియా,ఏప్రిల్ 16,ఎండపల్లి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేర్చడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మండలంలో విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం ఎండపల్లిలోని గార్డెన్‌లో ఎంపిడిఓ కృపాకర్ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణపై మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కింద సుమారు రూ. 83 కోట్లకు పైగా నిధులు లబ్ధిదారులకు చేరినట్లు అధికారులు వెల్లడించారు.మండలంలో అమలవుతున్న వివిధ పథకాల వివరాలను అధికారులు వెల్లడించారు. ఆసరా పింఛన్లు: మొత్తం 4,596 మందికి రూ.1.03 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో వృద్ధులు (1,817),వితంతువులు (1,204), దివ్యాంగులు (558), బీడీ కార్మికులు (586) లబ్ధి పొందుతున్నారు.డ్వాక్రా మహిళా రుణాలు: 266 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అత్యధికంగా రూ. 31.39 కోట్లు కేటాయించారు.ఇందిరమ్మ ఇళ్లు: 476 ఇళ్ల నిర్మాణానికి గాను రూ. 23.80 కోట్లు మంజూరయ్యాయి. మహాలక్ష్మి పథకం:మండలంలో మహిళల ఉచిత ప్రయాణాల కోసం ప్రభుత్వం రూ. 13.40 కోట్లు వెచ్చించింది.రైతు సంక్షేమం:లిలి రైతు భరోసా కింద 9,809 మంది రైతులకు రూ. 8.86 కోట్లు, రైతు బీమా ద్వారా 41 కుటుంబాలకు రూ. 2.05 కోట్లు అందజేశారు.ఇతర పథకాలు: గృహజ్యోతి కింద 5,379 మందికి, సబ్సిడీ గ్యాస్ ద్వారా 6,088 మందికి లబ్ధి చేకూరింది. కొత్తగా 3,862 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కృపాకర్ మాట్లాడుతూ..ప్రజా పాలన లక్ష్యం కేవలం దరఖాస్తులు స్వీకరించడం కాదు, ప్రతి అర్హుడికి పథకం అందేలా చూడటం.99 రోజుల ప్రణాళికలో భాగంగా క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నాం.సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందుతున్నాయని చెప్పడానికి ఈ రూ. 83 కోట్ల నిధులే నిదర్శనం అని అన్నారు.లితహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ..భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి మేము ప్రాధాన్యత ఇస్తున్నాం అని ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో ఎటువంటి జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేస్తాం అని అన్నారు.లిజిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రవి ప్రసాద్ గ్రామాల్లో కోతుల బెడదపై సర్పంచ్‌లు వ్యక్తం చేసిన ఆందోళనను గమనించాం. కోతులను పట్టుకుని అడవిలోకి పంపేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తాం. అటవీ సంరక్షణతో పాటు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం.మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి:ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువవుతుండటం హర్షణీయం.ముఖ్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం వల్ల వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎండపల్లి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి."సమీక్షా సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచ్‌లు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోతుల బెడద నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని ప్రజలకు విద్యార్థులకు సంబంధిత సర్టిఫికెట్ లు మంజూరు చేయడంలో జాప్యం చేయరాదాని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఎఫ్ఓ రవిప్రసాద్,తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్,ఎంపీడీఓ.దొంద కృపాకర్,ఆరోగ్య శాఖ డాక్టర్ లవకుమార్,ఎంఈఓ సముద్రాల హరికృష్ణహౌసింగ్ డిపార్ట్మెంట్ గౌతమి,వ్యవసాయ సాయ శాఖ ఎ.ఓ కామల్ల మహేష్,పశు వైద్య అధికారి మనోజ్ కుమార్,విద్యుత్ శాఖ ఎ ఈ బండి సమ్మయ్య,ఏపీఓ తులసి మాట్,ఐసిడిసి అండాలు,అధికారులు మౌనిక,మమత, ఆయా గ్రామాల సెక్రటరీ లు,మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,ఎ ఎంసి చైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంఘ రమేష్,ఎండపల్లి మండల కేంద్రం సర్పంచ్ మారం సునీత జెలందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, మహిళా సంఘాల ప్రతినిధులు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది,ఆయా గ్రామ ల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారికి యాసిడ్ తాగించిన పిన్ని

• **తన కొడుకుని చిన్న చూపు చూస్తున్నారనే నెపం**



**టి మిడియా ఏప్రిల్ 16 ,మేడ్చల్? - మల్కాజిగిరి :** పిల్లాడిని ఆడించి, లాలించడంలో తల్లితో పాటు పిన్ని కూడా కీలకంగా వ్యవహరిస్తుంది. ప్రతి కుటుంబంలో పిన్ని అంటే తల్లి తర్వాత మరో తల్లిగా భావించాలని మన కుటుంబ వ్యవస్థ చెబుతోంది. అయితే అంతటి బంధాన్ని ఓ మహిళ తన అసూయతో చెరిపేసింది. తన కొడుకును ఇంట్లో చిన్నచూపు చూస్తున్నారనే నెపంలో తోడికోడలి కుమారుడిపై దారుణానికి ఒడిగట్టింది. నాలుగు సంవత్సరాల వయసున్న చిన్నారికి ఆమె యాసిడ్ తాగించింది. ఈ ఘటన మేడ్చల్? – మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్? స్టేషన్? పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బోడుప్పల్? శ్రీనివాస కాలనీలో ఉండే పర్వతం సతీశ్? కుమార్?, అంజమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు కుమారులు నాగరాజు, జగదీశ్? ఉన్నారు. కాగా వారిద్దరికి వివాహాలు జరిగాయి. వారికి పిల్లలూ ఉన్నారు. అంతా ఉమ్మడి కుటుంబంలా ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇలాంటి సంతోషకరమైన కుటుంబంలో ఓ విషాదం చోటు చేసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఇంటిలో పెద్దకుమారుడికి కూడా కొడుకున్నాడు. అతడంటే సతీశ్?కు ఎనలేదని ప్రేమ. దీంతో పెద్ద కుమారుడి కొడుకు (4)పై తాత ఎక్కువ ప్రేమ చూపించడాన్ని చిన్న కోడలు మంజుల సహించలేకపోయింది. మరోవైపు తన బిడ్డను తాత పట్టించుకోకపోవడంతో బాధపడింది. అయితే వారికి ఎలాగైనా బాద్ధి చెప్పాలని భావించింది.పచ్చబొట్టు వేయించుకున్నారనే నెపంతో మరింత ఆగ్రహం : అయితే ఇటీవల తాత తన చేతిపై పెద్ద కుమారుడి కొడుకు పేరును పచ్చబొట్టు వేయించుకున్నారు. దీంతో అగ్నికి ఆజ్యం పోసినట్టు అయింది. తోటి కోడలి కుమారుడిని హత్య చేయడమే ఈ సమస్యకు సరైన పరిష్కారమని భావించింది. చిన్నారిని హత్య చేసేందుకు అనేక పథకాలు రచించింది. దీనికోసం అనేక ప్రయత్నాలు చేసింది. అయితే ఈ విషయం ఎవరీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా తన పని కానిచ్చింది.

### ఊపిరాడకుండా చేయాలని భావించి

వాటిలో మొదటి ప్రయత్నంగా ఇంట్లో చిన్నారిని ఊపిరాడకుండా చేయాలని భావించి అతడి నోరు, ముక్కు మూసింది. చేతులను గట్టిగా పట్టుకుంది. అయితే ఈ ఘటనను బాలుడి తల్లి గమనించింది. ఆమె ఒక్కసారిగా ప్రశ్నించడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. వెంటనే ఆడుకుంటున్నామని అబద్ధం చెప్పి తప్పించుకుంది. అది మొదటిసారి కావడంతో తనకూ అనుమానం కలగలేదు. ఆమె చెప్పిన మాటలు నిజమని నమ్మింది.రెయిలింగ్?పై కూర్చోపెట్టి : అయితే మరోసారి ఆ బాలుడిని హత్య చేసేందుకు ఇంటిపై అంతస్తుకు తీసుకెళ్లింది. చిన్నారిని రెయిలింగ్?పై కూర్చోపెట్టింది. ఇది గమనించిన తాత ఆమెను గట్టిగా మందలించాడు. పిల్లాడిని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయినా ఆమె బుద్ధి మారలేదు.జ్యూస్? తాగితే చాక్లెట్? ఇస్తా : చివరిగా మూడోసారి ప్రయత్నించింది. ఈ నెల 9న మంజుల అతడిని కిచెన్?లోకి తీసుకెళ్లింది. చిన్నారితో ప్రేమగా మాట్లాడి జ్యూస్? తాగితే చాక్లెట్? ఇస్తానని చెప్పింది. పిన్ని చెప్పిన మాటలు నమ్మిన ఆ బాలుడు ఆమె చెప్పినట్టే చేశాడు. అయితే ఆమె జ్యూస్? ఇవ్వకుండా యాసిడ్? తాగించింది.పోలీసులకు ఫిర్యాదు : ఆ జ్యూస్? తాగటంతో చిన్నారి అస్వస్థతకు గురయ్యాడు. బాలుడి పరిస్థితి గమనించిన తల్లిదండ్రులు అతడిని దగ్గరలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. బాలుడు యాసిడ్? తాగినట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో బుధవారం రాత్రి చిన్నారి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# రావూస్ విద్యార్థులను సన్మానించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

• **రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**టీ మీడియా, ఏప్రిల్ 16, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం 12 తేదీన ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించిన రావూస్ విద్యార్థులను సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో 996 మార్కులు సాధించిన హసితశ్రీ ని, బైపిసి గ్రూప్ లో 994 మార్కులు సాధించిన గీతాంజలి ని ఇంటర్ మొదటి సంవత్సరంఎంపీసీ గ్రూప్ లో 468 మార్కులు సాధించిన ప్రాణయతేజ, లావణ్య ను,బైపిసి గ్రూప్ లో 438 మార్కులు సాధించిన భీమేష్ ను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గల ప్రముఖ కాలేజీలలో రావూస్ జూనియర్ కళాశాల ఒకటని అన్నారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం విద్యార్థులు ఎంసెట్, నీట్, జేఈఈ వంటి ఎంట్రన్స్‌లలో తమ ప్రతిభ చూయించి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని సాధించి పుట్టిన గడ్డకు సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఉత్తమ విద్య బోధనలు నేర్పిన రామ్ కుమార్ , రమేష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొండ శీను, శీను, నరేందర్ రెడ్డి మరియు కళాశాల అధ్యాపక బృందాన్నికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ , వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ చీూఖ× అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్ ,ఎంట్లరవి, శ్రీరంగాపురం రాము , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ



**టి మిడియా ఏప్రిల్ 16 ,కరీంనగర్:** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ ఎ ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.

### రికార్డుల పరిశీలన - సిబ్బందికి సూచనలు:

కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.?శిక్షల శాతం పెరగాలి:?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.








## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో

# 99 యాక్షన్ ప్లాన్

**టీ మీడియా ,ఏప్రిల్ 16 ,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ప్రభుత్వ రెండున్నర ఏళ్ళ పాలనలో సమగ్రంగా అమలు చేసిన వివిధ పథకాలు, అవి పొందిన లబ్ధిదారుల అభిప్రాయాల పై గ్రామ సభ ని నిర్వహించారు. ఇట్టి సమావేశమునకు గ్రామ పంచాయతీ వారీగా గౌరవ సర్పంచ్ గార్లు, వార్డ్ మెంబర్స్, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, రైతు సంఘం సభ్యులు, యూత్ అసోసియేషన్ మొదలైన వారందరు హాజరయ్యారు. ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని వార్డుల్లో మంచినీటి సమస్య, డ్రైనేజ్ సమస్య ,పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ నియంత్రణ మొదలైన వాటిపై చర్యలు తీసుకున్నామని ప్రజల నుండి వచ్చే సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మున్సిపాలిటీలోని వాటర్ మేనేజ్మెంట్ స్టాప్ ,శానిటేషన్ సిబ్బంది తో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఎంపీడీవో శ్రీపాద, తాసిల్దార్ జెకే మోహన్, ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం

**టి మిడియా ఏప్రిల్ 16 ,ఆత్మకూరు:** వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆత్మకూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జీ. నాగమణి, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.చలివేంద్రం ద్వారా పాదచారులు, ప్రయాణికులు మరియు పట్టణ ప్రజలు ఉపశమనం పొందుతారని చెప్పారు. ప్రజలకు సేవ చేయడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం శ్రీనివాసులు, కౌన్సిలర్లు సద్దల తులసి, చెట్ల లలిత, జిందే జ్యోతి ,సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వేసవి కాలం మొత్తం ఈ చలివేంద్రం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని కోరారు.




# జై కిసాన్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొత్త మహేష్

**టి మిడియా ఏప్రిల్ 16 , కొత్తపల్లి:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ మల్కాపూర్ లో జై కిసాన్ రైతు సంక్షేమ సంఘం కు బుధవారము జరిగిన ఎన్నికల్లో మాజీ అధ్యక్షులుగా పనిచేసిన గుంటపల్లి రవికుమార్ పై మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త మహేష్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పల్లె సంతోష్ కుమార్, కోశాధికారిగా గంగాధర నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన సభ్యులకు నూతన అధ్యక్షుడు కొత్త మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా నరహరి లక్ష్మారెడ్డి , పర్యవేక్షకులుగా కార్పొరేటర్ కాంతాల జగన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కాసారపు శ్రీనివాస్ వ్యవహరించినారు.



# మున్సిపల్‌లో పైసల పంచాయతీ

**టి మిడియా ఏప్రిల్ 16 , నిర్మల్:** నిర్మల్ మున్సిపాలిటీలోమంజూరైన 15 కోట్ల పనుల పంచాయతీ కాంగ్రెస్, బీజేపీ మధ్య చిచ్చు రేపుతుంది. మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం మూడు నెలల క్రితం 15 కోట్ల నిధులను మంజూరు చేసింది. టెండర్ల ప్రక్రియ ప్రారంభిపోవడంతో అటెండర్ ను ఇటీవలే అధికారులకు వచ్చిన మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య అధ్యక్షతన రద్దు చేశారు.తిరిగి ఆ నిధులతో పనులు చేపట్టేందుకు పట్టణంలో 42 వార్డులో నిధుల కేటాయింపులు కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్ల(దీఖా జశీబఅఎఱశ్రీశీతీం) మధ్య వివాదం నెలకొంటుంది. పాత టెండర్లను ఖరారు చేయాలని పాత కేటాయింపులే కౌన్సిలర్లకు కేటాయించాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. అయితే మున్సిపల్ సమావేశంలో బుధవారం మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా బిజెపి వాడు కౌన్సిలర్ల పై వివక్షత ప్రదర్శించి నిధుల ఎక్కువగా కాంగ్రెస్ ఎంఐఎం వార్డులకి కేటాయించాలని ఆరోపిస్తూ నిరసన తెలిపారు. అధికారుల వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు